www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :01 | గురువారం | 26 సెప్టెంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy,Warangal,Nalgonda,Nizamabad,Kammam

పేజీలు :06 వేల :05




# తెలంగాణను దేశంలోనే ఒక రోల్ మాడల్‌గా తీర్చిదిద్దుతాం



- ప్రతి సంవత్సరం 3 లక్షల మంది పట్టాలు తీసుకొని బయటకు వస్తున్నారన్న సీఎం
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడినట్లు వెల్లడి
- బ్యాంకులు, బీమా రంగాల్లో చాలా ఉద్యోగాలు ఉన్నాయని వెల్లడి

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : సాంకేతిక నైపుణ్యం అందించడానికి హైదరాబాద్ ఒక గమ్యస్థానంగా మారాలి. తెలంగాణను దేశంలోనే ఒక రోల్ మాడల్‌గా తీర్చిదిద్దుతాం. ప్రపంచ వేదికపై హైదరాబాద్‌ను ఒక విశ్వనగరంగా నిలబెట్టాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. గత పదేళ్లలో తెలంగాణలో నిరుద్యోగం పెరిగింది. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించలేదు. ఆ సమస్య తీవ్రంగా ఉందని ప్రజా ప్రభుత్వం గుర్తించినందునే యవత ప్రాధాన్యతగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. బ్యాంకింగ్, ఫైన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో నైపుణ్య శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ యువతకు మార్గనిర్దేశనం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ క్యాంపస్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, మిగతా 2 లో..

## ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి జెడ్ కేటగిరీ భద్రత



- సీఎం కాన్వాయ్‌లో పైలట్‌తో సహా పోలీసు సిబ్బందితో భద్రత
- ప్రోటోకాల్ ప్రకారం ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీకి అర్హులు
- షిఫ్ట్‌ల వారీగా పని చేయనున్న 22 మంది సిబ్బంది

2

## హైడ్రాకు 169 మంది సిబ్బంది కేటాయింపు



- చెరువుల పరిరక్షణే లక్ష్యంగా హైడ్రాను ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- హైడ్రాకు 169 మంది అదనపు సిబ్బందిని కేటాయిస్తూ ఉత్తర్వులు
- నలుగురు అదనపు కమిషనర్లు సహా అదనపు సిబ్బంది కేటాయింపు

2

## హైడ్రా వల్ల ప్రశాంతత లేదు... నిద్రలేకుండా పోయింది



- హైడ్రా నుంచి తనకూ నోటీసులు వచ్చాయన్న మల్లారెడ్డి
- తన కాలేజీలను కాంగ్రెస్ హయాంలోనే కట్టానని వెల్లడి
- తెలంగాణలో ప్రజలను హైడ్రా హైరానాకు గురి చేస్తోందని

2

## నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలి



- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సచివాలయంలో సమీక్ష దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశం
- డబుల్ బెడ్‌రూం ఇళ్ళను లబ్ధిదారులకు అప్పగించాలని సూచన

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : దసరా పండుగ నాటికి రాష్ట్రంలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని స్థాయిల్లో కమిటీల ఏర్పాటుకు ఒకట్రెండు రోజుల్లో విధివిధినాలు రూపొందించాలని సూచించారు. మిగతా 2 లో..

## గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది... చిట్టినాయుడు ఉంటేనే కేసీఆర్ విలువ తెలుస్తుంది

- ఆడబిడ్డలతో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి లగ్గం చేస్తారని విమర్శ
- వినయ్ భాస్కర్ ఓడిపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందన్న కేటీఆర్
- సీఎంగా అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదన్న కేటీఆర్



హైదరాబాద్ , డెస్క్,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది... చిట్టినాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలిసేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే రేవంత్ రెడ్డికి వారు పక్కా లగ్గం చేస్తారని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో వరంగల్ వెస్ట్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఓటమి కూడా మనకు మంచిదే అన్నారు. కాంగ్రెస్ పాలన చూస్తేనే కేసీఆర్ విలువ తెలుస్తుందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ సంధికాలంలో ఉందన్నారు. ఎందుకంటే ప్రతిపక్ష పాత్ర బీఆర్ఎస్‌కు మిగతా 2 లో..

# తెలంగాణను దేశంలోనే ఒక రోల్ మాడల్‌గా తీర్చిదిద్దుతాం



మొదటిపేజీ తరువాయి నిపుణులు పాల్గొన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువకులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు. కొందరు ఇంజనీరింగ్ స్టూడెంట్స్ సైతం డ్రగ్స్ సరఫరా చేస్తుండటం బాధాకరం. ఇది తెలంగాణకు ప్రమాదం. కఠినంగా అణిచివేయాల్సిన అవసరం ఉంది. వ్యసనాలకు బానిస కాకుండా ఉండేందుకే వారిలో విశ్వాసం పెంపొందించడానికి ఐటీఐలను టాటా టెక్నాలజీస్‌తో కలిసి ఏటీసీలుగా తీర్చిదిద్దడం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి వాటిని ఏర్పాటు చేస్తున్నాం. ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నలక్షలాది విద్యార్థులకు బేసిక్ నాలెడ్జ్ కూడా ఉండకపోవడానికి ప్రధానంగా టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌లో సరైన నిపుణులు లేకపోవడమే. యాజమాన్యాలు రాబోయే రోజుల్లో కూడా ఇలాగే కొనసాగిస్తే ఆ కాలేజీల అనుమతులను రద్దు చేయడం ఖాయం. ఐఎస్బీ, ఐఐటీ, నల్సార్, ట్రిబుల్ ఐటీ, జేఎన్టీయూ, ఉస్మానియా యూనివర్సిటీ లాంటి నాణ్యమైన విద్యా సంస్థలు ఉన్నందునే బహుళజాతి కంపెనీలు హైదరాబాద్ వస్తున్నాయి. సాంకేతిక నైపుణ్యానికి హైదరాబాద్ ఒక హబ్‌గా మారాలి. ప్రపంచాన్ని శాసించే స్థాయిలో ఎదిగిన అజయ్ బంగా, సత్యనాదెళ్ల, శంతను నారాయణ లాంటి పెద్ద కంపెనీలకు సీఈవోలు హైదరాబాద్‌లో చదువుకున్న వారేనని గుర్తుచేస్తూ అలాంటి ప్రముఖులను వచ్చే డిసెంబర్‌లో నగరానికి ఆహ్వానిస్తాం. ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా లాంటి చిన్న దేశం 32 పతకాలను సాధిస్తే, 140 కోట్ల జనాభా కలిగిన మన దేశానికి ఒక్క బంగారు పతకం కూడా సాధించలేకపోయింది. ఈ పరిణామం మనందరికి కనువిప్పు లాంటిది. అందుకే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు. ఒలింపిక్స్, నేషనల్ గేమ్స్ పాల్గొనదలిచే వారికి శిక్షణ పొందడానికి అన్ని వసతులతో వచ్చే సంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ కూడా ప్రారంభిస్తాం. ఈ ప్రభుత్వం యువతను దృష్టిలో పెట్టుకుని అనేక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రభుత్వాలు ఫోకస్ పెట్టాల్సిన అంశాలు ప్రధానంగా యువతకు ఒక దిశను చూపెట్టాల్సిన అవసరం ఉంది. తెలంగాణ యువతను తీర్చిదిద్దడంలో రాష్ట్ర ప్రభుత్వం అలుపెరుగని రీతిలో పనిచేస్తుంది. రానున్న రోజుల్లో తెలంగాణ ఒక రోల్ మాడల్ గా తీర్చిదిద్దుతాం అన్నారు.

# గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది చిట్టినాయుడు ఉంటేనే కేసీఆర్ విలువ తెలుస్తుంది

మొదటిపేజీ తరువాయి మంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ భాస్కర్ ఓడిపోవటం తనను ఎంతో ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. మనం చేసింది చెప్పుకోలేదు... కానీ వాళ్లు చేయని దానికి క్రెడిట్ తీసుకుంటున్నారని మండిపడ్డారు. దేశంలో అత్యధికంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారని వాపోయారు.ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదన్నారు. ఈ విషయాన్ని ఆయన స్నేహితులు తనకు చెప్పారని వెల్లడించారు. అధికారంలో లేమని కొంతమంది పార్టీ నుంచి వెళ్లిపోతున్నారని... అలా వెళ్లేవారు వెళ్లిపోవచ్చునన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవులు తీసుకున్న పెద్ద పెద్ద నాయకులు కూడా వదిలి వెళ్లిపోయారని మండిపడ్డారు. అరికెపూడి గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అయితే ఆయనకు కండువా కప్పిన దౌర్భాగ్యుడు ఎవరని ప్రశ్నించారు. స్టేషన్ ఘనపూర్‌కు తప్పకుండా ఉప ఎన్నిక వస్తుందని, మనం గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.చిట్టినాయుడు, ఆయన సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంలా ఉందని ఆరోపించారు. గుజరాత్ మోడల్ ఫేక్ అని రాహుల్ గాంధీ అంటే, బెస్ట్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని విమర్శించారు.

# తెలంగాణలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం



హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఈ నెల 25 నుంచి 26వ తేదీ వరకు ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.ఈ నెల 26 నుంచి 27వ తేదీ వరకు ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని తెలిపింది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గేయ రచయిత చంద్రబోస్







హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ తెలుగు సినీ గేయ రచయిత చంద్రబోస్ మర్యాదపూర్వకంగా కలిశారు. సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. సీఎంకు చంద్రబోస్ పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ హీరోలుగా నటించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాలో చంద్రబోస్ రాసిన 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు వచ్చింది. ఆస్కార్ అవార్డును గెలుచుకున్నందుకు చంద్రబోస్‌ను రేవంత్ రెడ్డి అభినందించారు. అనంతరం చంద్రబోస్‌కు శాలువా కప్పి సన్మానించారు.వరద బాధితుల సహాయార్థం కిమ్స్ ఆసుపత్రుల అధినేత రూ.1 కోటి విరాళం అందించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కిమ్స్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ బి.భాస్కర్ రావు సీఎం రిలీఫ్ ఫండ్ కు కోటి రూపాయల చెక్కును అందించారు. వరద బాధితులను ఆదుకోవడంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అండగా విరాళం అందించినందుకు కిమ్స్ ఆసుపత్రి అధినేతను సీఎం ప్రశంసించారు.

# నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలి

మొదటిపేజీ తరువాయి దక్కాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇతర రాష్ట్రాలకు లక్షల సంఖ్యలో ఇళ్లు మంజూరు అవుతుంటే, తెలంగాణకు ఎందుకు ఆ స్థాయిలో కేటాయింపులు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. కేంద్రం మంజూరు చేసే గృహాల్లో ఈసారి రాష్ట్రానికి గరిష్ట సంఖ్యలో సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇళ్ల విషయంలో కేంద్రానికి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని, డేటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. రాజీవ్ స్వగృహలో నిర్మించి ఏళ్ల తరబడి వృథాగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని చెప్పారు.

# హైడ్రాకు 169 మంది సిబ్బంది కేటాయింపు

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : హైడ్రాకు అదనపు సిబ్బందిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణే లక్ష్యంగా హైడ్రాను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో హైడ్రాకు 169 మంది సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో నలుగురు అదనపు కమిషనర్లు, ఐదుగురు డీసీపీలు, 16 మంది ఎస్పైలు, 60 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 12 మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు డిప్యుటేషన్‌పై హైడ్రా కోసం పని చేయనున్నారు. ఇదిలా ఉండగా, హైడ్రా మూసీ నది ఆక్రమణల కూల్చివేతలపై దృష్టి సారించింది. మూసీ పరివాహక ప్రాంతంలో 1,350 మందికి నోటీసులు జారీ చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను మార్క్ చేసింది. మరోవైపు కలెక్టర్లు, అధికారులు మూసీ నిర్వాసితుల ప్రాంతాల్లో పర్యటించారు. మూసీ ఆక్రమణల వివరాలను ఇప్పటికే రెవెన్యూ, హైడ్రా అధికారులు సేకరించారు. శని, ఆదివారాల్లో ఆక్రమణల కూల్చివేయనున్నారు. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్ ప్రాంతాల్లో మూసీని ఆనుకొని ఆక్రమణలను కూల్చివేసేందుకు హైడ్రా రంగం సిద్ధం చేసింది.

# ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి జెడ్ కేటగిరీ భద్రత

ఢిల్లీ,డెస్క్ ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి దేశ రాజధాని పోలీసులు జెడ్ కేటగిరీ భద్రతను కల్పించారు. సీఎం కాన్వాయ్‌లో పైలట్‌తో సహా పోలీసు సిబ్బందితో భద్రతను కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రోటోకాల్ ప్రకారం, కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ భద్రతకు అర్హులు. జెడ్ కేటగిరీ భద్రత కోసం 22 మంది సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా ఉంటారు. జెడ్ కేటగిరీ భద్రతలో పీఎస్వోలు, ఎస్కార్ట్స్, సాయుధ గార్డులు ఉంటారు.ఢిల్లీలో అసంఘటిత రంగ కార్మికుల వేతానాన్ని పెంచుతూ అతిశీ ప్రభుత్వం తొలి నిర్ణయం తీసుకున్నది. అక్టోబర్ 1వ తేదీ నుంచి ఈ కొత్త వేతనం ధరలు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రి అతిశీ వెల్లడించారు. ఈ నిర్ణయంతో నైపుణ్యం లేని కార్మికుల కనీస వేతనం రూ.18,066, మధ్యస్త నైపుణ్యం కలిగిన వారి వేతనం రూ.19,929, మెరుగైన నైపుణ్యం కలిగిన వారి వేతనం రూ.21,917కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

# హైడ్రా వల్ల ప్రశాంతత లేదు నిద్రలేకుండా పోయింది

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : మాజీ మంత్రి, మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా వల్ల ఎవరికీ ప్రశాంతత లేదని, నిద్రలేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. హైడ్రా నుంచి తనకూ నోటీసులు వచ్చాయని తెలిపారు. యాదగిరిగుట్టలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తన కాలేజీలను కాంగ్రెస్ హయాంలోనే నిర్మించానని వెల్లడించారు. ఇళ్లను కూల్చి ప్రజలను రోడ్ల మీద పడేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు సహజమే అన్నారు. తెలంగాణలో హైడ్రా ప్రజలను హైరానాకు గురి చేస్తోందన్నారు. ప్రజల దృష్టి మరల్చడానికే హైడ్రాను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. ఇళ్లను కూల్చివేసి ప్రజలను రోడ్లపై పడేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏదో యుద్ధం చేసినట్లుగా ఇళ్లను కూల్చివేస్తున్నారని విమర్శించారు.

# కాంట్రాక్ట్ వర్కర్స్ నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరిని పర్మినెంట్ చేయాలి

**- కనీస వేతనం 26,000 ఇవ్వాలి**

**- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**







కొండాపూర్,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కొండాపూర్ క్లస్టర్ పరిధిలో నేడు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జి సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ కొండాపూర్ పారిశ్రామిక క్లస్టర్ పరిధిలో కాంట్రాక్ట్ నాన్ పర్మినెంట్ కార్మికులు కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం పట్ల, కనీస సౌకర్యాలు పని ప్రదేశంలో కల్పించకుండా, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు పెడచెవన పెడుతూ కార్మికులకు సమస్యలు పరిష్కారం చేయకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, వలస కార్మికులకు నివాస ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా పరిశ్రమ యాజమాన్యాలు 12 గంటల పని చేయిస్తూ శ్రమదోపిడి చేస్తున్న పరిస్థితి ఉందన్నారు, అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయకపోవడం పట్ల విద్యురాన్ని వ్యక్తం చేశారు, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26 వేల రూపాయలను చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనము ఇవ్వాలని, నాన్ పెర్మనెంట్ కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని, ఈఎస్ఐ ,పిఎఫ్ సౌకర్యాలను కల్పిస్తూ తక్షణమే బోనస్ లను కూడా ప్రతి పరిశ్రమ ఇచ్చే విధంగా చూడాలని అంతేకాకుండా కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. లేనిచో ఈ నెల 28వ తేదీనలిజిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని పెద్ద సంఖ్యలో సమీకరించి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ప్రతి పరిశ్రమ నుండి భారీ ఎత్తున కాంట్రాక్ట్ నాన్ టెర్మినేట్ కార్మికులు ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండాపూర్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ బాబురావు, క్లస్టర్ నాయకులు రామ్ దాస్, శ్రీధర్, రమేష్, దయానంద్, కొండల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, రమేష్ వెంకట్ రెడ్డి, మరియు వివిధ కంపెనీల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనడం జరిగింది.

---

# ఇష్ట జూనియర్ కాలేజ్ లో ఏంటి - డ్రగ్స్ అవార్నెస్ ప్రోగ్రాం









**సంగారెడ్డి బ్యూరో** ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థుల సంక్షేమం కోసం ఇష్ట జూనియర్ కాలేజ్ - సంగారెడ్డి ఆధ్వర్యంలో ఏంటి - డ్రగ్స్ అవార్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పుష్పన్ కుమార్ ( డి.ఎస్.పి, నారకోటిక్స్ హైదరాబాద్ ), రాము నాయక్ ( ఇన్స్పెక్టర్ నారకోటిక్స్ ) , భాస్కర్ ( టౌన్ సి ఐ సంగారెడ్డి ) విచ్చేసి సమాజంలో డ్రగ్స్ వలన భావి సమాజానికి జరిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ మార్గదర్శనం చేశారు. . ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మనందరినీ ప్రభావితం చేసి జీవితాలను, సంబంధాలను మరియు సంఘాలను నాశనం చేసేది. మన జీవితాలను నియంత్రించి, విధ్వంస మార్గంలో నడిపించేది డ్రగ్స్ . ఇది ఆరోగ్య సమస్యలు మరియు మరణానికి కూడా దారి తీస్తుంది. వారి ఆర్థిక మరియు చట్టపరమైన సమస్యలకు దారి తీస్తుంది. విద్యార్థులకు చెడు వ్యసనముల వల్ల తన జీవితమును నష్టపరచుకోవటమే కాక ప్రాణాలను కోల్పోతు , కన్న తల్లి దండ్రుల జీవితమును ప్రశ్నార్థముగా మార్చుచున్నారనే విషయాన్నీ వీడియో ల ద్వార విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఇష్ట జూనియర్ కళాశాల డైరెక్టర్ శ్రీ వినోద్ కుమార్ గారు పాల్గొని విద్యార్థుల భవిష్యత్ కార్యచరణ పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి , ప్రభాకర్, వైస్ ప్రిన్సిపల్ షేక్ ఇబ్రహీం మరియు కళాశాల లెక్చరర్ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం గావించారు.

---

# క్రీడాభివృద్ధి కోసం దాతల సహకారం ప్రశంసనీయం



నారాయణఖేడ్,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : విద్యా అభివృద్ధి కోసం దాతలు నిరంతరం సహకారం అందించడం ప్రశంసనీయమని పీజీహెచ్ఎం మన్మధ కిషోర్ అన్నారు. బుధవారం జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలోని విద్యార్థుల క్రీడలకు అవసరమైన రూ.8 వేల విలువైన నాలుగు వాలీబాల్ , క్యారం బోర్డ్, పది చెస్ బోర్డులు, స్కిప్పింగ్ తాళ్లను, 12 టేన్ని కాయిన్స్ సామాగ్రిని డాక్టర్ రాజయ్య చంద్రశేఖర్ ఆచార్య పూర్వ విద్యార్థి బోనాల ప్రశాంత్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు అందజేశారు. అదేవిదంగా సంతోష్ సెట్ సహకారంతో మరో వాలి బాల్ ను అందజేశారు. ఈ విద్యా సంవత్సరం ఎన్నారై సహకారంతో రూ.30 వేల సౌండ్ సిస్టంను మరో ఎన్జీవో సహకారంతో ఆర్థిక అవసరాలు ఉన్న 50 మంది విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాలు జామెట్రీ బాక్సులు దైనందిని అందజేశామన్నారు. మా పాఠశాలలో 800 మంది విద్యార్థులకు దాతలు మరింత ముందుకు వచ్చి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజయ్య, చంద్రశేఖర్ ఆచార్య, రాజశేఖర్, సంగ్రామ్ జైపాల్ రెడ్డి, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవా పై అవగాహన

**- మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్**



సంగారెడ్డి బ్యూరో ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 17 సెప్టెంబర్ నుండి 02 అక్టోబర్ వరకు చేపడుతున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ జె.జగ్జీవన్ అన్నారు. బుధవారం పురపాలక సంఘం కార్యక్రమంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటేషన్ అధికారి శ్రీనివాస్, సిడిపిఓ, మహిళా సంఘాలు, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# పుల్కల్లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



సంగారెడ్డి బ్యూరో ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పుల్కల్లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు కుమ్మరి పండరి మాట్లాడుతూ జాతి పునర్ నిర్మాణ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు విదేశీ వస్తువుల పైన ఆధారపడితే నవభారత నిర్మాణం సాధించలేమన్నారు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తే దేశ ఆర్థిక ప్రగతికి పునాదులు వేయచ్చు అన్నారు పండించేది ఇలాంటి సిద్ధాంతాలే అన్నీ కూడా అని అన్నారు ఈ కార్యక్రమంలో యువ మోర్చా అధ్యక్షులు మహేందర్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీశైలం ఓబిసి మోర్చా అధ్యక్షులు నర్సింలు మహేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

---

# వాగ్వాల్స్ పరిశ్రమలో డీసీఎల్ సమక్షంలో వేతన ఒప్పందం



సంగారెడ్డి బ్యూరో ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : వాగ్వాల్స్ పరిశ్రమలో డీసీఎల్ సమక్షంలో వేతన ఒప్పందం జరిగింది . ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మరియు సిఐటి రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజా గారు మాట్లాడారు ఈ కిందివి సాధించామని తెలియజేశారు కార్మికులందరికీ అభినందనలు తెలియజేశారు ఈ సమావేశంలో యూనియన్ నాయకులు హాఫీజ్ మురళి రాజు శ్రీనివాస్ పరిశ్రమ జీఎం సునీల్ అగర్వాల్ డిసిఎల్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలి



సంగారెడ్డి బ్యూరో ,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : కలియుగం దైవం శ్రీ వెంకటేశ్వరా స్వామి కొలువైన తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ జరగడం అన్యాయమని ప్రముఖ సామజిక కార్యకర్త, న్యాయవాది, తెలంగాణ సోషల్ ఫోరమ్ టీ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవరచిన అధికారులపై , ఉదేశ్యం పూర్వక చేసిన బాధ్యతల పై తక్షణమే విచారణ జరపి చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షములో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.

---

# రాజకీయాలకు తావివ్వకుండా ప్రాంత సమస్య పరిష్కారానికి సమిష్టి కృషితో పోరాడుదాం

**- మాజీ ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : రాజకీయాలకు తావివ్వకుండా ప్రాంత సమస్య పరిష్కారానికి సమిష్టి కృషితో పరిష్కరించుకుందామని మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ ఆమ్లెట్ గ్రామం ప్యారానగర్ పరిసరా ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న డంప్ యార్డ్ నిలుపుదల కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరము కలిసి ప్రస్తుత ప్రభుత్వ అధికారులతో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కలిసికట్టుగా పోరాడుదాం అని ప్రాంత సమస్యగా పరిగణించి ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా సమిష్టి కృషితో పరిష్కరించుకుందామని తెలిపారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ దామోదర్ రాజనర్సింహ ఇట్టి సమస్య పరిష్కార దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం హర్షించదగిదాని ఆయనకు మండల ప్రాంత వాసుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం మండల సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందిస్తూ వెంటనే వంద పడకల ఆసుపత్రి స్థల పరిశీలన మార్కెట్ యార్డ్ తదితర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేయడంతో ప్రతి ఒక్కరు తనకు ప్రాంతవాసుల నుండి ధన్యవాదాలు తెలియజేశారు ఇట్టి సమస్యపై ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి వివరాలను తెలుసుకున్నారు త్వరలో జిహెచ్ఎంసి సంబంధిత శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి డంపింగ్ యార్డ్ సమస్యపై సమగ్ర విచారణ చేసి ఏర్పాటు చేయకుండా తన వంతు శాసశక్తుల కృషి చేస్తానని తెలిపారన్నారు కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు చిమ్ముల నరసింహారెడ్డి, హనుమంత రెడ్డి, అబిశెట్టి రాజశేఖర్, కంజర్ల శ్రీనివాస్, నాయకులు దేవేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, ఆకుల సత్యనారాయణ, తుపాకుల రాజు, చెన్నంశెట్టి సూర్యనారాయణ, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా బిఆర్ఎస్ రైతు ధర్నా

- రుణమాఫీ, రైతు బంధు, పంట బోనస్ కోసం ప్రభుత్వాన్ని నిలదీత.
- 27వ తేదీ. శుక్రవారం నాడు నంగునూరు వేదికగా బీఆర్ఎస్ పోరాటం
- పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావు



రాయికోడ్,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వదిలిపెట్టబోమని రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు దాడువై పవన్ కుమార్ హెచ్చరిక.. రైతులు, పార్టీ నాయకులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన మాజీ మంత్రి. రైతుల సమస్యలపై పోరాటం చేసేందుకు. సిద్దిపేట జిల్లా నంగునూరు వేదిక కానుంది. రుణమాఫీ, రైతు బంధు, పంటలకు బోనస్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ, ప్రభుత్వాన్ని నిలదీస్తూ రైతు ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం ప్రకటించారు అని రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు దాడువై పవన్ కుమార్ గారు తెలిపారు. సన్నాహక ఏర్పాట్ల గురించి రైతులు, పార్టీ నాయకులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. రుణమాఫీ కాక జిల్లాలో ఎంతో మంది రైతులు ఆందోళన చెందుతున్నారని వారికి అండగ నిలవాల్సిన అవసరం ఉందని ముక్తకరంతో అభిప్రాయ పడ్డారు. ఈ సందర్బంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. రైతులకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే రూ. రెండు లక్షల ఋణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తామని మాట తప్పిందన్నారు. తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి మొత్తం చేసినట్లు డబ్బా కొట్టుకుంటుందన్నారు. రైతుల నెత్తిన వడ్డీ మోపి మరింత అప్పుల పాలు చేస్తున్నారన్నారు. 31 రకాల కొర్రీలు పెట్టి లబ్ధిదారుల సంఖ్యలో కోతలు విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఋణమాఫీ విషయంలో సీఎం ఒక మాట, మంత్రి ఒక మాట మాట్లాడుతున్నారని, ఈ వ్యాఖ్యలు రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. రైతు భరోసా అని చెప్పి వానాకాలం ముగుస్తున్నా దిక్కు లేదన్నారు. పంట పెట్టుబడి సాయం అందక రైతులు కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నరు. కెసిఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఇప్పటికే రైతు బందు ఇచ్చి పంటకు భరోసానిచ్చారని గుర్తు చేశారు. రైతులకు బోనస్ ను ఒక బోగస్ చేసిందన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తాను అని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఇప్పుడు సన్నాలకు మాత్రమే అని చేతులు దులుపుకుందన్నారు. రుణమాఫీ చెయ్యక, రైతు బంధు ఇవ్వక, బోనస్ అందించక రైతుల పాలిట కాంగ్రెస్ కర్కశంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రైతుల పట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను దుయ్యబట్టేందుకు. ఈ నెల 27 శుక్రవారం నాడు నంగునూరు మండల కేంద్రం లో ఉదయం 10 గంటలకు రైతు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, రైతు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నంగునూరులో చేస్తున్న నిరసన సెగ ప్రభుత్వానికి తగలాలన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రుణమాఫీ, రైతు బంధు, పంటలకు బోనస్ ఇప్పించే వరకు ప్రభుత్వంపై నిర్విరామ పోరాటం చేస్తుందని. రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు దాడువై పవన్ కుమార్ గారు స్పష్టం చేశారు.

---


# జిఓ నం.25 ను సవరించి బదిలీ అయినా ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి



రాయికోడ్,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని పలు పాఠశాలలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు మండల కేంద్రంలోని ఎంఆర్ సి కార్యాలయం వద్ద జిఓ ఎంఎస్ నం 25ను సవరించి బదిలీ కాబడి ఇంకా రిలీవ్ కానీ ఉపాధ్యాయులను వారి, వారి కొత్త స్థానాలకు పంపాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండలం పిఆర్ టియూ అధ్యక్షులు యాదవులు, మరియు ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం, ప్రశాంత్, నాగభూషణం, రహూఫ్, అరుణ జ్యోతి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

---

# హత్నూర పోలీస్ స్టేషన్ లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



హత్నూర,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : హత్నూర పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆత్మహత్యాయత్నం పాల్పడిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యుతో పోరాడి బుధవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హత్నూర మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పటేల్ విఠల్ గౌడ్ ఆటో తోలుతూ జీవనోపాధి పొందేవాడు.మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు.ఈ నెల 17న ఆర్టీసి బస్సు డ్రైవర్తో గొడవపడి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లడం జరిగింది. బస్సు డ్రైవర్ పిర్యాదు చేస్తుండగా విఠల్ గౌడ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. అప్రమత్తమైన పోలీసులు హుటాహుటిన నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.విఠల్ గౌడ్ శరీరం పూర్తిగా కాలడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు.

---

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బొడ్డు రమేష్ కు ఆర్థిక సహాయం

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల గ్రామానికి చెందిన యువకుడు బొడ్డు రమేష్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో సూరారం మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా విషయని బుధవారం తన స్నేహితుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 20 వేలు ఫోన్ పే ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేశారు.

# ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శౌర్యయాత్ర





సంగారెడ్డి,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గుర్తు చేసుకుంటూ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శౌర్యయాత్ర నిర్వహించడం జరుగుతుందని, మంగళవారం సంగారెడ్డిలో శౌర్యయాత్ర వస్తుందని ప్రజానాట్య మండలి అధ్యక్ష, కార్యదర్శులు పి.ఆంజనేయులు, ఎ.నాగభూషణం తెలిపారు. సంగారెడ్డిలోని కల్వకుంట రోడ్డు నటరాజ్ థియేటర్ వద్ద సాయంత్రం 5.00 గంటలకు శౌర్యయాత్ర వస్తుందని తెలిపారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్బంగా రాష్ట్ర కళాకారులతో వీర తెలంగాణ సాయుధ పోరాట వీధి నాటికను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సాయుధ పోరాట గాథలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజ్ కార్యదర్శివర్గ సభ్యులు ఏం మాణిక్ జి.సాయిలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, కేసి జిల్లా అధ్యక్షులు అశోక్ సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు. టీ బాగా రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు. మీ ఆనంద్ రాష్ట్ర నాయకులు వి ఆనంద్ రాష్ట్ర నాయకులు. వెంకన్న ఐలయ్య చంద్రమౌళి వినోద్ శివ పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఆంజనేయులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

---

# అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి



సిద్దిపేట ప్రతినిధి,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలనీ రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాక శాఖా మాత్యులు కొండ సురేఖ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి మున్సిపల్ చైర్మన్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా వ్యవసాయ, మత్స్య, పౌరసరఫరాలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ, అటవీ, వైద్య మరియు ఆరోగ్య, సెట్విన్, విద్యా, విద్యుత్ తదితర శాఖలలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి పై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ.. ఈ సమీక్ష సమావేశంలో వివిధ పథకాల ఇంప్లిమెంటేషన్ నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఆధారిత ఈ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వం సన్నబియ్యాల వరికి 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు నెల రోజులలో అన్ని సౌకర్యాలతో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అర్హత ఉన్న వారందరికీ 500 రూపాయల సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ అందేలా పౌరసరఫరాల అధికారులు సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహిళాశక్తి కార్యక్రమంలో ద్వారా నిర్దేశించిన 14 రకాల యూనిట్ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు హితోదికంగా లబ్ధి పొందేలా అమలు చేయాలని అన్నారు. సర్పంచులు లేనందున గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు అధిక చొరవ తీసుకొని గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టాలని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లను గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో చేయాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో ఇప్పుడు ఉన్న డయాలసిస్ బెడ్స్ ను అవసరమైనంత మేరగా పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని అన్నారు. సెట్విన్ ద్వారా యువతకు మహిళలకు అధికంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రయోజనాలను చేకూర్చే ఫ్యామిలీ కార్డులను లబ్ధిదారులకు అందించనుందని తెలిపారు. ఆరుగ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం శిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ స్థాయిలో సాధ్యమయ్యే పనులను వెంటనే జిల్లాల్లో చేపట్టి పూర్తి చేయాలని, ఈ సమావేశంలో చర్చించిన మిగతా పనుల ప్రతిపాదనలు తనకు అందజేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ప్రజలను ఇబ్బందులను తొలగించాలని, జిల్లాలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను క్వాలిటీతో నిర్మించాలని, ప్రజల మెప్పుపొందేలా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి పని చేయాలని కోరారు.

---

# రోడ్డు వెడల్పు పనులు పూర్తయ్యేది ఎన్నడో

- వాహనదారులు ఎన్నో ప్రమాదాలబారిన పడుతూ ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోని పాలకులు



గుమ్మడిదల,సెప్టెంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : మండల పరిధిలోని కానుకుంట రోడ్డు వెడల్పు పనులు పూర్తయ్యేదిన్నడో అంటూ వాహనదారులు పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఎందరో వాహనదారులు ఎన్నో ప్రమాదాల బారిన పడుతున్నప్పటికీ పట్టించుకోని పాలకులు ఎన్నికల ముందు ప్రస్తుత ఎమ్మెల్యే రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించినప్పటికీ ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో కేటాయించిన నిధులు వెనక్కి వెళ్ళిపోయాయని సంబంధిత శాఖ అధికారులు తెలియజేయడంతో రోడ్డు వెడల్పు పనులు నిలిచిపోయాయని అన్నారు ఎందరో విద్యార్థులు కళాశాలకు వెళుతూ వ్యవసాయ రైతులు హైదరాబాదుకు కూరగాయల మార్కెట్ కు తరలిస్తున్న సమయాలలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అయినప్పటికీ ఈ రోడ్డు వెడల్పు పనులను పట్టించుకోని పాలకులు మళ్లీ గ్రామాలలో వచ్చే సమయం ఆసన్నమవుతుందని అప్పుడు రోడ్డు గుండా ఉన్న గ్రామాల ప్రజలు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో పాలకులు పట్టించుకోని వెంటనే రోడ్డు వెడల్పు పనులను పూర్తిచేయాలని కోరారు.